## కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని పూజలు



శివాలయంలో పూజలు చేస్తున్న అయ్యప్పమాలధారుడు

కారేపల్లి, నవంబర్ 27 : మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలని మండల పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌కు చెందిన అయ్యప్పమాలధారుడు ఉప్పు వెంకన్న కుటుంబ సమేతంగా సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాడు. లింగంబంజరలో గల శివాలయానికి కుటుంబ సభ్యులంతా తరలివెళ్లి తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ సీఎం కావాలని అభిషేక పూజలు జరిపారు. ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాటు సుపరిపాలన అందించిన సీఎం కేసీఆర్ నిండూ నూరేళ్లు చల్లగా ఉండి రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఫలాలు అందని కుటుంబం అంటూ లేదని, లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ కేసీఆర్ గెలుపునే కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసిన ఏసీపీ





పోస్టల్ ఓటు వేసిన ఏసీపీ

వైరాటౌన్, నవంబర్ 27 : ఏసీపీ రెహమాన్ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమని, ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

## శాలివాహన వన సమారాధన



వనసమారాధనలో పాల్గొన్న శాలివాహన కుటుంబసభ్యులు

కొణిజర్ల, నవంబర్27: బస్వాపురంలో శాలివాహన వన సమారాధనను సోమవారం నిర్వహించారు. అనంతరం సహ పంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో కుటుంబపెద్దలు సముద్రాల రామయ్య, సీతమ్మ, రాములు, అనసూర్యమ్మ, ఆదినారాయణ, వెంకట్రాములు, వెంకటేశ్వర్లు, అంకలమ్మ, వెంకటరత్నం, నాగేశ్వరరావు, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం







కొణిజర్ల : అన్నవరం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, వైరా టౌన్ : 14వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



వైరా టౌన్ : 20వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొణిజర్ల, నవంబర్27: నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరారు. మండలంలోని అన్నవరం గ్రామంలో నాయకులు పోట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైరాటౌన్, నవంబర్27 : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాయి. బీఆర్ఎస్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి గురించి వివరిస్తూ కేసీఆర్ మ్యానిఫెస్టోను వివరించారు. బానోత్ మదన్‌లాల్ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్, నవంబర్27 : గొల్లెనపాడు గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ గెలుపును కాంక్షిస్తూ గ్రామ కమిటీ, నాయకులు, కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాల్లో కేసీఆర్‌కు మద్దతు తెలుపుతున్నారని, కేసీఆర్ అంటే ఎన్నో సంక్షేమ పథకాలు గుర్తొస్తాయని తెలిపారు. కారు గుర్తుపై ఓటు వేసి బానోత్ మదన్‌లాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గరికపాడులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బిల్లా నర్సింహారావు, ఐలూరు శ్రీనివాసరెడ్డి, యరమల కృష్ణారెడ్డి, కోట ఏసు, పంతంగి శ్రీను, మంజుల రాములు, పంతంగి తిరుపతిరావు, కోట ఆదయ్య, బొగ్గుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





వైరారూరల్ : గొల్లెనపాడులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం, గరికపాడులో...

# ఆలయాల్లో భక్తితో కార్తీక పౌర్ణమి పూజలు







కారేపల్లి : పుట్టలో పాలు పోస్తున్న భక్తులు, వైరా టౌన్ : ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు, వైరా రూరల్‌లో...

కారేపల్లి, వైరాటౌన్, వైరారూరల్, నవంబర్ 27 : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని కారేపల్లి, కామేపల్లి, కొణిజర్ల, వైరా మండలాల్లోని శివాలయాలతో పాటు పలు ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు న్విహించారు. కారేపల్లి, లింగంబంజర, గేట్‌కారేపల్లి, ఉసిరికాయలపల్లి, కోటిలింగాల, కమలాపురం గ్రామాల శివాలయాలకు భక్తులు తెల్లవారుజామునే వచ్చి కార్తీక పౌర్ణమి పూజలు జరిపి దీపాలు వెలిగించారు. దేవాలయాల ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకపౌర్ణమి కావడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మండలంలో తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో దీపారధన చేసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. గొల్లపూడి గ్రామంలో పులిగుట్ట శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో కార్తీక దీపారాధన గావించి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.